

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 24 అక్టోబర్ 2025 పేజీలు : 4




# రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలి

విజిలెన్స్ బలోపేతం, ఆధారాలు సేకరణపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై పౌరసరఫరాల శాఖ నమోదు చేసిన 6-ఏ కేసుల పురోగతి పై పౌరసరఫరాల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పోలీస్ శాఖ అధికారుల తో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్ఓ), డీఎం సివిల్ సప్లై, పోలీసు అధికారులు, ఏసీటీఓ, సాంకేతిక సహాయకులు, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్ఫోర్స్మెంట్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేసుల పరిశీలనలో వేగం తీసుకురావాలని, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేసారు.

# బాల్య వివాహాలు జరిపిస్తే భాద్యులను జైలుకు పంపిస్తాం

- రక్తహీనత, పోషణా లోపం లేని మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలి
- పోషక ఆహార నియమాలను పాటించాలి
- గర్భిణీ స్త్రీలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- సామూహిక శ్రీమంతాలు నిర్వహణ
- పోషణ మాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి.



# ఆదమరిస్తే అంతే సంగతి



- ఎన్ఎచ్ 161 పై ప్రమాదపుటంచున ప్రయాణం
- రాంసాన్ పల్లి వై జంక్షన్ వద్ద కిలోమీటర్ దూరంలో అండర్ పాస్ బ్రిడ్జి
- హైవే క్రాస్ చేయడానికి రాంగ్ రూట్ నే ఆశ్రయిస్తున్న వాహనదారులు
- ప్రమాదాలు జరుగుతున్నా మారని ప్రయాణీకుల తీరు
- పట్టించుకోని పోలీసులు

రాంగ్ రూట్ ప్రయాణంలో ఆదమరిస్తే అంతే సంగతి. వ్యతిరేక దిశలో ప్రయాణం ప్రమాదకరం అని తెలిసినా సరైన అవగాహన కొరవడి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించుటలో ప్రయాణికులు అలసత్వం వహిస్తున్నారు. తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రయాణంలో భద్రతా నిబంధనలు పాటించకున్నా తమను ఎవరు అడగరన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆందోల్ మండలం రాంసాన్ పల్లి వై జంక్షన్ వద్ద జోగిపేట పట్టణం నుండి వచ్చే వాహనాలు హైవే క్రాస్ చేయడానికి జాతీయ రహదారి 161 పై కిలోమీటర్ దూరంలో నిర్మించిన అండర్ పాస్ బ్రిడ్జ్ గుండా ప్రయాణించాలి. కానీ దూరం ఎక్కువ, యూటర్న్ తీసుకోవడానికి సమయం అధికమవుతుందనే సాకుతో వాహనదారులు రాంగ్ రూట్ లోనే ప్రమాదపుటంచున తమ ప్రయాణం సాగిస్తున్నారు. ఒక్కోసారి భారీ వాహనాలు సైతం రాంగ్ రూట్లోనే ప్రయాణిస్తున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో ప్రమాదాలు కూడా సంభవించాయి. హైవే క్రాస్ చేయడానికి నిబంధనలు పాటించని వాహనదారుల పట్ల పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే అనుకోని ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదని? స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు స్పందించి వాహనదారులకు అవగాహన కల్పించాలని, రాంగ్ రూట్ లో ప్రయాణం చేస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

# ఆదమరిస్తే అంతే సంగతి

**ఎన్‌ఎచ్ 161 పై ప్రమాదపుటంచున ప్రయాణం**
**రాంసాన్ పల్లి వై జంక్షన్ వద్ద కిలోమీటర్ దూరంలో అండర్ పాస్ బ్రిడ్జి**
**హైవే క్రాస్ చేయడానికి రాంగ్ రూట్ నే ఆశ్రయిస్తున్న వాహనదారులు**
**ప్రమాదాలు జరుగుతున్నా మారని ప్రయాణీకుల తీరు**
**పట్టించుకోని పోలీసులు**



**అందోలు, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** రాంగ్ రూట్ ప్రయాణంలో ఆదమరిస్తే అంతే సంగతి. వ్యతిరేక దిశలో ప్రయాణం ప్రమాదకరం అని తెలిసినా సరైన అవగాహన కొరవడి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించుటలో ప్రయాణికులు అలసత్వం వహిస్తున్నారు. తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రయాణంలో భద్రతా నిబంధనలు పాటించుకున్నా తమను ఎవరు అడగరన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆందోల్ మండలం రాంసాన్ పల్లి వై జంక్షన్ వద్ద జోగిపేట పట్టణం నుండి వచ్చే వాహనాలు హైవే క్రాస్ చేయడానికి జాతీయ రహదారి 161 పై కిలోమీటర్ దూరంలో నిర్మించిన అండర్ పాస్ బ్రిడ్జ్ గుండా ప్రయాణించాలి. కానీ దూరం ఎక్కువ, యూటర్న్ తీసుకోవడానికి సమయం అధికమవుతుందనే సాకుతో వాహనదారులు రాంగ్ రూట్ లోనే ప్రమాదపుటంచున తమ ప్రయాణం సాగిస్తున్నారు. ఒక్కోసారి భారీ వాహనాలు సైతం రాంగ్ రూట్లోనే ప్రయాణిస్తున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో ప్రమాదాలు కూడా సంభవించాయి. హైవే క్రాస్ చేయడానికి నిబంధనలు పాటించని వాహనదారుల పట్ల పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే అనుకోని ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదని? స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు స్పందించి వాహనదారులకు అవగాహన కల్పించాలని, రాంగ్ రూట్ లో ప్రయాణం చేస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

# రంగోత్సవ్ విజేతలకు ప్రత్యేక సన్మానం..




**వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 23** రంగోత్సవ్ పోటీలో భాగంగా, విద్యార్థులు డ్రాయింగ్, కలరింగ్, కార్టూన్ మేకింగ్, కోల్లెజ్ మేకింగ్, గ్రీటింగ్ కార్డ్ మేకింగ్ వంటి కళాత్మక పోటీలలో,రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ఆర్ట్ కాంపిటీషన్ ముంబాయి వారు గత నెల జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి ఆర్ట్ పోటీలలో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 18 బంగారు పథకాలు, 10 వెండి పథకాలు,10 కాంస్య పథకాలు సాధించారని జిల్లా ప్రధానోపాధ్యాయులు విక్రమ్ రెడ్డి, సాంబయ్యలు తెలియజేశారు. పథకాలు సాధించిన విద్యార్థులతో పాటు వీరిని తీర్చిదిద్దిన అధ్యాపకురాలు జయసుధ, ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటస్వామి, నరసింహారెడ్డి, రాము, చార్లెస్, పద్మజ, శైలజ, నవనీత, అమూల్య మరియు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పశుగణాభివృద్ధికి కృత్రిమ గర్భధారణ..




**పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.**
**-పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకటయ్య**
**-పశుసంవర్ధక శాఖ మండల వైద్యాధికారి రేఖా రసజ్ఞ,**

**వెల్దుర్తి ప్రజా జ్యోతి అక్టోబర్ 23** వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు టీకాలు మరియు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకటయ్య పాల్గొని రైతులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వెల్దుర్తి మండల వైద్యాధికారిని రేఖా రసజ్ఞ, పశుసంవర్ధక శాఖ సహాయకులు ఫజల్, డి ఎల్ డి ఏ సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు. 45 పాడి గేదెలకు కృత్రిమ గర్భధారణ చేయడంతో పాటు 350 పాడి పశువులకు గాలికుంటు టీకాలు ఇచ్చారు.

## అమరులకు జోహార్లు

**జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**
**ఫ్లాగ్ డే వారోత్సవాల్లో మెదక్ పట్టణంలో భారీ క్యాండిల్ ర్యాలీ**



**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 23 :** ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంగా గురువారం సాయంత్రం మెదక్ పట్టణంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు పట్టణ యువత సమన్వయంతో ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై రాందాస్ చౌరస్తా వరకు కొనసాగింది. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత తెలంగాణ ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు ఇవన్నీ ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే అని అన్నారు. ర్యాలీ మొత్తం జోహార్ జోహార్ అమరవీరులకీ అంటూ నినాదాలతో సాగి రాందాస్ చౌరస్తా వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ డి. ప్రసన్న కుమార్ , ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్ , టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, మెదక్ రూరల్ సీఐ జార్జ్ , ఆర్ఐ శైలేందర్ , ఎస్ఐలు సత్యనారాయణ , మల్లికార్జున్ , మరియు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులను ఆక్రమణకు గురి కాకుండా చూడాలి

**చెరువుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 23 :** రామాయంపేట పట్టణ లోని మల్లె చెరువు, పండ చెరువు,కొత్త చెరువులలో ఆక్రమణలను స్థానిక తహసిల్దార్ తో కలసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చెరువులు, కాలువలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, చెరువులు కాలువలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువు చుట్టూ గల హద్దులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని చెరువులని పగడ్బందీగా సర్వే చేసి ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్ లలో వస్తున్న సర్వే నెంబర్స్ నెంబర్లు సబ్ డివిజన్ సహా సర్వే చేసి అందులో ఎటువంటి శాశ్వత కట్టడాలకు అనుమతులు ఇవ్వకుండా మున్సిపాలిటీ , రెవెన్యూ ఇరిగేషన్, అధికారులు కలిసి పనిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజిని,ఆర్ ఐ గౌస్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యాభివృద్ధికి స్కాలర్షిప్లు దోహదం చేస్తాయి

**సంగారెడ్డి జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి**




**కల్హేర్. 23. అక్టోబర్. ప్రజా జ్యోతి..**సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రాలలో గ్రామాల్లో ఉన్న విద్యార్థి విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్షిప్లను అందుకోవాలంటే కచ్చితంగా ప్రభుత్వం అభిరుచి ఆకాంక్ష పట్టుదలతో చదివి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ సాధన దిశగా విద్యార్థులు నిరంతరం ప్రయత్నం చేయాలని జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి అన్నారు . గురువారం నాడు జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవా వాలంటీర్ చంద్ర శేఖర్ ఆచార్య ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు వివిధ స్కాలర్షిప్లు అందజేయడం కోసము అనేక పరీక్షలు ఉంటాయని అలాంటి పరీక్షలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ముందుకు సాగాలన్నారు. ఎన్ఎంఎంఎస్ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం స్కాలర్షిప్లు అందజేస్తారన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ విశ్వనాథ్ ,పాఠశాలల హెచ్ఎంలు మన్మథ కిషోర్ , యాదవ రెడ్డి , ఉపాధ్యాయులు యాదగిరి, రాజయ్య, రాజశేఖర్ ,చంద్రశేఖర్ ఆచార్య, ధన్ సింగ్ ,చరణ్ సింగ్ , సత్తయ్య,శంకర్. మస్జీద్. మజార్.తదితరులు పాల్గొన్నారు .

# బాల్య వివాహాలు జరిపిస్తే బాధ్యులను జైలుకు పంపిస్తాం







**రక్తహీనత, పోషణ లోపం లేని మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలి**

**పోషక ఆహార నియమాలను పాటించాలి**

**గర్భిణీ స్త్రీలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**సామూహిక శ్రీమంతాలు నిర్వహణ**

**పోషణ మాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి.**

మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 23 : పోషన్ అభియాన్ జాతీయ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ్ మాసం కార్యక్రమాన్ని శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంపూర్ణ ఆహారం, పిల్లలు ఆడుకునే బొమ్మలు, ప్రకృతిలో దొరికే ఆకుకూరలు, పిండి పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ మాట్లాడుతూ రక్తహీనత, పోషణ లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాల న్నారు. కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాల్య వివాహాలు జరిపిస్తే పెళ్లికొడుకు ,తల్లిదండ్రులు బంధుమిత్రులు అంగన్వాడి ఏ ఎన్ ఎం లను జైల్లో ఏస్తామన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా...పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్లలో ప్రతిరోజు కోడిగుడ్లు పాలు ఇస్తున్నారని... వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని... తెల్లటి అన్నం మాత్రమే తినడం వల్ల రక్తము రాదని.. ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు.. బిడ్డకు కనీసం మూడు సంవత్సరముల గ్యాప్ ఉండాలన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలోని పాలు గుడ్లు ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతు లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్న మన్నారు. ఇందులో భాగం గా ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ... మహిళలు, గర్భిణీ ల శిశు వుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు రక్త హీనత లేకుండా చూడడం లో మరింత దృష్టి పెట్టాలని గర్భిణీ లకు ఇస్తున్న ఆహారాన్ని వారు మాత్రమే తినాలని.. ఇతరులు వినియోగం చేసుకోవద్దని... నిర్దిష్ట గడువు లోపు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న చిన్న పిల్లలను చూసుకోవడం లో అంగన్వాడీ టీచర్లు బాధ్యత యుతం గా ఉంటారని... అందుకు వారిని అభినందించాలన్నారు. ప్రి ప్రైమరీ విద్య కి సంబంధించి.. ఎలా భోదిస్తే పిల్లల కు సులభం గా అర్థమవుతుందో అలాగే అంగన్వాడీ టీచర్లు చెప్పాలన్నారు. పోషణ మాసం లో భాగం గా జరిగే కార్యక్రమల ద్వారా గర్భిణీ లకు, శిశువులకి మంచి ఆరోగ్యం పట్ల అన్ని అంశాల మీద అవగాహన పెరగాలన్నారు.వ్యక్తి గత శుభ్రత, ఐరన్ టాబ్లెట్ లు వేసుకోవడం, ఫీడింగ్ విషయం లో జాగ్రత్త ల మీద అందరికి అవగాహన ఉండాలన్నా రు.గర్భిణి స్థాయి నుండి బిడ్డ కు 3 సంవత్సరాలు వచ్చే వరకు ఆ మహిళ ను జాగ్రత్తగా చూసుకుంటేనే వారి ఆరోగ్యానికి మంచి పునాది వేసినట్టు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చివరగా శ్రీ శిశు సంక్షేమ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు. బాల్య వివాహాలు నిలిపివేయా లంటూ బ్యానర్ను ఆవిష్కరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అడిషనల్ డిఆర్డిఓ , ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని, విజయలక్ష్మి, ఎం సిహెచ్ డి .ఎంఈ లు, విజయనిర్మల, జయలక్ష్మి , జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు,సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.రి

## వరి కోత పై రైతులకు అవగాహన



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్23** మండల కేంద్రం మైన కౌడిపల్లి గ్రామంలో గురువారం రైతులకు వరిలో కొయ్య కాళు కాల్చడం మరియు వరి కోత సమయంలో హార్వెస్టర్ నడిపేటప్పుడు తీసుకునే జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ రైతులకు సూచించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కోత లో భాగంగా హార్వెస్టర్ నడిపేటప్పుడు ఆర్పిఎం 19-20 కి పైన ఉండే విధంగా చూసుకోవాలి బీ2 గేర్ లో మాత్రమే హార్వెస్టర్ నడపాలని సూచించడం జరిగింది మరియు వరిలో కొయ్య కాళ్లు కాల్చడం వల్ల జరిగే నష్టాలను గురించి వివరించడం జరిగింది కొయ్య కాళ్ళను తగలబెట్టకుండా భూమిలోనే కలియ దున్నడం వల్ల అది కూడా ఒక ఎరువుల ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏవో స్వప్న జాదవ్ ఏఈవోలు సాహితీ ప్రవంతి నరేందర్ రైతులు పాషా కురుమ బీరప్ప శివయ్య ఎల్లయ్య పాల్గొన్నారు

## పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఘనంగా “ఓపెన్ హౌస్”



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 23 :** పోలీస్ అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా, గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్లో “ఓపెన్ హౌస్” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని హాజరైన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణంలోని గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు మరియు గీత స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, ఆయుధాల వినియోగ పద్ధతులు వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. ప్రదర్శనలో ఏకే-47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9 పిస్టల్, ఎల్ఎమ్జీ, 303 రైఫిల్, గ్లాక్ పిస్టల్, గ్రెనేడ్ లాంచర్, అలాగే బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ తదితర విభాగాల స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత, అందులో బాగంగా అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు జిల్లాలో వివిధ కార్యక్రమాలతో నిర్వహించబ డతాయి. ఇందులో భాగంగా రక్తదాన శిబిరం, విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు, అలాగే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ , ఎస్బీ ఇన్స్పెక్టర్ ఎస్. సందీప్ రెడ్డి , ఆర్.ఐ. శైలేందర్, ఆర్.ఎస్.ఐ.లు నరేష్ , సుభాష్ , శ్రీ భవాని కుమార్ , మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టాలి





పి ప్రావీణ్య,జిల్లా కలెక్టర్.

అక్రమ రవాణా, నిల్వలపై నమోదు

చేసిన 6-ఏ కేసుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష

**సంగారెడ్డి ,అక్టోబర్ 23, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** విజిలెన్స్ బలోపేతం, ఆధారాలు సేకరణపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై పౌరసరఫరాల శాఖ నమోదు చేసిన 6-ఏ కేసుల పురోగతి పై పౌరసరఫరాల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పోలీస్ శాఖ అధికారుల తో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్ఓ), డీఎం సివిల్ సప్లై, పోలీసు అధికారులు, ఏసీటీఓ, సాంకేతిక సహాయకులు, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేసుల పరిశీలనలో వేగం తీసుకురావాలని, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేసారు. బియ్యం అక్రమ రవాణా వాహనాలను పట్టుకున్నప్పుడు పోలీసు, రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా వీడియో, ఫోటో ఆధారాలను సేకరించి, 6-ఏ నివేదికకు జతపరిచి సమర్పించాలన్నారు .సాంకేతిక సహాయకులు నమూనాలను వాహనం నంబరు, స్వాధీనం తేదీతో ప్రత్యేక బ్యాగులో భద్రపరచాలి. విశ్లేషణ ప్రక్రియను ఫోటో ,వీడియో కవరేజ్ చేయాలన్నారు, వాటిని నివేదికతో సమర్పించాలి. బియ్యం రవాణాకు సంబంధించిన బిల్లులను ఏసీటీఓ అధికారులు ఒక రోజులో గా పరిశీలించి, వాహన రాకపోకల మూలాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా బియ్యంను ప్రతి 15 రోజులకు ఒకసారి పత్రికలలో ప్రకటన ఇచ్చి, బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని సూచించారు. కోర్టులలో ప్రభుత్వ ప్రయోజనాలను రక్షించేందుకు, డీసీఎస్ఓ ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల తో సమావేశమై సమన్వయంతో ముందుకు సాగాలి. ప్రభుత్వ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు నిల్వలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి , డి ఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, కమర్షియల్ టాక్స్ అధికారులు పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఐ

# విద్య, వైద్యం పై ఎమ్మెల్యే స్పెషల్ ఫోకస్





విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యసేవలు అందించాలి

నిరంతరం ఆకస్మిక తనిఖీలుంటాయి

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్

మెదక్ లో స్కూల్స్, హాస్పిటల్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 23 :** తెలంగాణ లోని ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యం పై స్పెషల్ ఫోకస్ పెట్టిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు.గురువారం మెదక్ మండలంలోని లోని రాజపల్లి జడ్పిహెచ్ఎస్, మెదక్ లోని గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లతో పాటు ప్రభుత్వ హాస్పిటల్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, విద్యాబోధన చేసిన గురువులకు పేరు ప్రతిష్ట లు తీసుకురావాలని సూచించారు. సమాజంలో ఉన్న గొప్పగొప్ప వాళ్లంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనన్నారు. విద్యార్థులు మంచి మార్కులు, గ్రేడింగ్ తెచ్చుకొని జిల్లా కు మంచి పేరు తేవాలన్నారు. బంగారు భవిష్యత్ కు పునాది పాఠశాల స్థాయి యేనని, ఈ దశలో ఏలాంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువుపైనే దృష్టి సారించాల న్నారు.ప్రభుత్వ హాస్పిటల్ లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.డాక్టర్లు, సిబ్బంది నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. స్కూల్స్ లో విద్యార్థులకు, హస్పిటల్ లో రోగులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. ఇకపై స్కూల్స్, హాస్పిటల్ పై ఆకస్మిక తనిఖీలు ఉంటాయని ఎమ్మెల్యే మాట్లాడి విద్యా బోధన పై ఆరా తీశారు.సమస్యలు ఏమైనా రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ పవన్, దొంతి ముత్యం గౌడ్, అరవింద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ లతో పాటు ఆయా పాఠశాలల టీచర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్ పై అవగాహన.



అల్లాదుర్గం అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)దఅల్లాదుర్గం పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని అల్లాదుర్గం పోలీస్ స్టేషన్లో గురువారం విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శంకర్ మాట్లాడుతూ దేశం కోసం విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకునేందుకు ప్రత్యేక పోలీసుల వీరుల దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు. అందులో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఆయుధాల పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. పోలీసులు ఉపయోగించే వివిధ రకాల ఆయుధాల పనితీరు, అవి పని చేసే విధానాలను విద్యార్థులకు అవగాహన చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య తదితరులున్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన పి డి ఎస్ బియ్యం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 23 :** మెదక్ మండలంలోని రాజ్‌పల్లి గ్రామానికి సరిహద్దులోని మాల్బారీ ఫార్మ్ హౌస్ లో అక్రమంగా నిల్వ చేయబడిన 22 పిడిఎస్ బియ్యం సంచులను టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం సంచులను మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి, తదుపరి చర్యల కోసం కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా మెదక్ టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా లేదా విక్రయాలపై ఎవరైనా పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపా లకు ఎవరూ పాల్పడరాదని, ఇలాంటి ఘటనల గురించి ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు.